నిరాశ్రయులు

కె యాదవ రెడ్డి

కారాగృహవాసికి బయటి ప్రపంచం ఎంత అద్భుతంగా కనిపిస్తుందో ఊహించటం కష్టం, కొన్ని సమయాలలో స్వేచ్ఛ దుర్భరమనిపించినా ఆశ్చర్యంలేదు

జైల్లో ఆ రాత్రి గోడగడియారాన్ని చూసుకొని తొమ్మిది గంటలు కొట్టాడ కావలా పోలీసు ఆ గంటల ధ్వని చాలాదూరంవరకు చీల్చుకుంటు చుట్టుప్రక్కల వాళ్లకి కాలాన్ని సూచిస్తున్నది జైల్లోని ఖైదీ లంతా ఒకచోట చేరుకుంటున్నారు ఖైదీలకు తిండిపెట్టే సమయమది ప్రతి ఖైదీ తన అల్యూమినియమ్ ప్లేట్లు, లోటా పట్టుకుని ఒకర్ని — ఒకరు తోసుకుంటూ వరుసగా నిలబడుతున్నారు ప్రొద్దస్తమానం గొడ్లలా చాకిరి చేసిన శరీరాలు తిండికోసం నకనకలాడుతున్నాయి

ఖైదీలలో రకరకాల మనుష్యులు — విభిన్న వయస్సులవాళ్ళు అక్కడో ప్రపంచాన్ని సృష్టించివేశారు వారి దుస్తులు తెల్లగుడ్డపై నల్లచారలున్న నిక్కరు—షర్టు

ఖైదీల 'క్యూ' కదులుతూఉంది ఎదురుగా జేలర్ గొడ్లకాపరిలా చూస్తూవుంటే ఒక వార్డెన్ వరుసగా కొలిచిన గిన్నెలతో ఒక్కొక్కడికి అన్నముచారు పోస్తున్నాడు ఆ ప్లేట్లు చేతో పట్టుకొని ఖైదీలు చెల్లాచెదరుగా, అక్కడా — ఇక్కడా కూర్చొని ఏదో ఆందోళనతో గబగబా తినేస్తున్నారు

అది సెంట్రలు జైలు చుట్టూ ఎత్తైన గోడలు వాటిపై గాజుపెంకులు గుచ్చారు ఆ జైలుకి నాలుగు ప్రక్కలా ఇనుప తీగెలతో సరిహద్దు నిర్ణయించి ఉంది ఉత్తరంవైపు పెద్ద గేటు ఆ పెద్ద గేటులో ఒక చిన్న పిల్లతలుపు ఇప్పుడది మూసిఉంది పెద్ద—పెద్ద తాళాలతో పెద్ద తలుపు—చిన్నతలుపు

లోపల మానవులరూపంలో ఉన్న తోడేళ్లను, గొర్రెలను, దయ్యాలను, రాక్షసులను, హంతకులను ఒకచోట చేర్చి తలుపుల దగ్గర ఇరవైమంది పోలీసులు తుపాకులతో కావలా కాస్తున్నారు జైలు పెద్దగేటు పైన ఉన్న గదులలో ఇద్దరు పోలీసులు 'పహరా ఉషార్' పచార్లు చేస్తున్నారు అవతల నాలుగు కొనల్లో నలుగురు పోలీసులు అస్తమానం తుపాకులను అంటిపెట్టుకొని భయంతో పడివున్నారు

ఖైదీలలో తొందర హెచ్చుతూ ఉంది ఏవో గుసగుసలు అగ్నికణాల్లా చిటపట మంటున్నాయి ఈ ఖైదీల్లో అన్నివిధాల శిక్ష లనుభవిస్తున్నవారున్నారు కొందరు కొన్ని సంవత్సరాలపాటు శిక్ష అయితే మరికొందరు యావజ్జీవ శిక్షను మోస్తున్నవారు ఉన్నారు దాదాపు 500 మంది ఉన్నారు ప్రస్తుతము కొందరి కాళ్ల గొలుసులు తీసేశారు చేతులకు బేడీలు వ్రేలాడుతున్నాయి

చివరి మెతుకు గతుక్కుని, ఆఖరిగుక్క నీరు త్రాగేశారు ఖైదీలంతా గ్లాసులు—ప్లేట్లు క్రింద పెట్టేశారు

వాళ్లమధ్యనుండి రణగొణధ్వనిని సవాలు చేస్తూ ఒక యువఖైదీ నోటితో పెద్దగా ఈల వేశాడు ఇంతకుపూర్వమె ముందుకు అడుగు వేసిన కొందరు ఖైదీలు పరుగెత్తారు అడ్డమొచ్చిన పోలీసులను తన్ని పడేశారు ఆ గుంపు

గేటుదగ్గర ఉన్న తుపాకి సిబ్బందిని ఆక్రమించు కుంది

ఏమరుపాటులో జరిగిన ఈ గందరగోళాన్ని చూసి జైలర్ విస్తుపోయాడు ఇంతలో కొందరు ఖైదీలు అతన్ని చుట్టు ముట్టారు

పైనవున్న గస్తీ పోలీసులు ఈ దొమ్మిని చూడ గానే తుపాకీలు పేల్చడం మొదలుపెట్టారు ఆ గుంపులో కొందరు కూలిపోతున్నారు ఇంతలో ముందుకు పరుగెత్తిన గుంపు పెద్ద గేటు తాళం విప్పేసింది గేటు విప్పుకోగానే ఖైదీల ముఠా దానివైపు పరుగుతీసింది పైనుండి తూటాలు కురుస్తున్నాయి ఖైదీలు వాటిని లెక్క చేయ కుండా దారి చూసుకుంటున్నారు చాలామంది ఎదురుగా గాయపడి పడిపోతున్నారు వీలు చిక్కిన వాడల్లా తప్పించుకుంటున్నాడు

ఎట్లాగో ఒక పెద్ద గుంపు గేటును దాటింది ఎదురుగా ఆవలి పోలీసుల కాల్పులు లెక్కచేయ కుండా ఆ గుంపు చెల్లాచెదరై పరుగెత్తుతూ ఉంది ఇనుపతీగ హద్దు దాటి ఖైదీలు కొందరు దారిచూసుకున్నారు అందులో దొమ్మికి పూర్వం అను కున్న విధంగానే ఈలవేసి ఉసిగొల్పిన యువ ఖై అందరికంటె ముందే తప్పించుకొని పరు గెత్తుతున్నాడు వెనుక అల్లకల్లోలము, కేకలు, తుపాకి కాల్పులు అతన్ని ఆపలేదు కొండపై నుండి పడే జలపాతంలా ఉరుకుతున్నాడు

దాదాపు మైలుదూరం రాగలిగాడు దక్షిణం వైపు వెళ్ళిపోతున్నాడు విసురుగా వగర్చుతూ

అమావాస్య కారుచీకటిలో కాలుడిలా ఉన్న రాత్రి భయానికి చిమ్మటలు 'చివుక్కు— చివుక్కు' మంటున్నాయి చాలా దూరంలో కమ్మరి సమ్మెటపోట్లు ఇంకా వినబడుతూనే ఉన్నాయి ఆ ఖైదీ అటువైపు పడుతూ లేస్తూ పరుగు తీస్తూంటే గులకరాళ్ళు గలగల మంటున్నాయి

ఖైదీ గుండెలు కమ్మరి తిత్తిలా వూదు తున్నాయి చాలా దూరం ఉన్న కమ్మరి కొలిమి దగ్గర తనచేతి బేడీలు విరగ్గొట్టించుకోవచ్చనే ఆశతో అటువైపు వెళ్ళుతున్నాడు

చివరకి నగరం శివార్లలో ఉన్న ఒక చిన్న బస్తీ లోకి అడుగు పెట్టాడు ఆ బస్తీ మధ్యలో కమ్మరి ఇంకా రాత్రి ప్రొద్దుపోయాక కూడా తిత్తి వూదుతూ పనిచేసుకుంటున్నాడు

ఖైదీ గమనవేగం తగ్గింది కాళ్ళు వణుకు తున్నాయి చెమటలు కారుతున్నా, చేతి బేడీల బరువుతోనే పెద్దగా శ్వాస విడిచి రెండు మూడు ఇండ్లు దాటాడు

బస్తీలో చీకటి రాజ్యం చేస్తోంది ఎక్కడా దీపాలు లేవు ఈ బస్తీ నిజామాబాదు పొలి మేరల్లో దాదాపు మూడుమైళ్ళ దూరంలో ఒక చిన్న కుగ్రామంలా ఉంది ఉండి—ఉండి కమ్మరి సుత్తి ఇనుముపై పడిన దెబ్బ అక్కడా ఇక్కడా కుక్కలు బొయ్యో మంటూ మొరుగుతున్న చప్పుడు మిగతా ఊరంతా ఒళ్ళుమరచి నిద్ర పోతూ ఉంది ఖైదీ కదులుతున్న శబ్దం, బేడీ గొలుసుల కలకలం ఖైదీని ఆ చప్పుడు భయం తొందరగా నడవనివ్వడంలేదు

ఖైదీని చూడగానే ఒక కుక్క బొయ్యి మంది అతను భయపడి గోడ ప్రక్కగా వత్తి గిల్లి నడుస్తున్నాడు మెల్లిగా నడుస్తున్నతను చటుక్కున ఆగిపోయాడు అతను నడుస్తున్న కొంచెం దూరంలో ఏదో అలికిడి అయ్యింది ఖైదీ కండ్లు పెద్దవిచేసి చూశాడు మూడు ఆకారాల నీడలు కదులుతున్నాయి ఖైదీ గోడకి అంటుకపోయాడు అతని కెదురుగా ఉన్న ఇంటికి ముందు చేరుకున్నాయి—ఆ ఆకారాలు

ముగ్గురు ముసుగులు కప్పుకొని ఉన్నారు చీకటి—రాత్రికి ప్రతినిధులవలె కనపడుతున్నారు ముగ్గురు ఏదో గుసగుస లాడుకొని ఆ యింటి ముందు నిలబడ్డారు

ఖైదీ వళ్ళంతా వణుకుతూంటే ఈ ముగ్గురు ఈ రాత్రి ఏం చేస్తున్నారిక్కడ అనుకుంటున్నాడు ఇంట్లోకి కన్నం వేస్తారో ? మరేం చేస్తారో ?

అంతలో ఆ ముగ్గురిలో ఇద్దరు గోడపైకెక్కి

యుద్ధరంగానికి వెడుతున్న పటాలం స్పెషలు రైలు ఎక్కింది చూడడానికి వచ్చినజనం సంతో షంతో ఈలలూ, కేకలు వేస్తూ సైనికులకి వీడ్కోలు ఇస్తున్నారు ఇదంతా గమనిస్తున్న ఒకతరుణ సైనికుడు తోటి వృద్ధసైనికుణ్ణి "ఆజనం అంత సంతోషంగా ఉన్నారేం ?" అని అడిగాడు

"యుద్ధానికి వెడుతున్నది మనంగాని వాళ్ళు కాదుగా ! అందుకని !" అని వృద్ధుడి సమాధానం

యం లీలావతి (మచిలీపట్నం)

లోపలికి దూకారు మూడోవాడు తలుపు దగ్గరే ఉండిపోయాడు లోపల తలుపుతట్టిన చప్పుడు అయిదు నిమిషాలు గడిచాయి

"ఎవరు ?" అంది మరీ లోపలి కంఠం

"నేనే రంగయ్యను ! మామా తలుపు తీయి!" అన్న జవాబు

తలుపు తీసిన శబ్దం తీయగానే అతన్ని పట్టు కొని లాగినట్టు — ఆ మనిషి పెనగులాడినట్టు చప్పుడు వినపడింది అవతలి గోడతలుపు తీశాడు ఒకడు వచ్చి ఖైదీ మరీ దగ్గరగా చీకటిలో అతికిపోయి చూస్తున్నాడు

అతనికి లోపలి దృశ్యం కనబడింది నడి వయస్సులో ఉన్న ఒక వ్యక్తి స్తంభానికి కట్టి వేయబడి యున్నాడు కండ్లకు గంతలు కట్ట బడి ఉన్నాయి

"చెప్పు మరి! ఆ భూమి పట్టా కాగితంపై దస్తకతు చేస్తావా లేదా ?" అని ఒక కంఠం కర్కశంగా అడిగింది

"నేను ప్రాణం పోయినా చెయ్యను !"-అన్నాడు తన్నుకులాడుతూ ఆ స్తంభానికి కట్టివేయబడిన వ్యక్తి ఇంతలో ఈ మూడోమనిషి ఇంట్లోకి దూరి ఏమో గాలించాడు కొద్దిసేపటికి డబ్బు, నగలు పట్టుకొచ్చాడు

"ముసలిముండాకొడుకా చావు!" అని ఒకడు కత్తి పైకెత్తాడు కత్తి తళుక్కుమంది ఖైదీ గుండె గుబేలుమంది అతనిలోని మానవుడు మేలు కున్నాడు ఇతను తలుపు దగ్గరికి పోగానే అక్కడ ఎత్తిన కత్తి దూకుసు పోయింది

'అమ్మయ్యో !' అన్న గావు కేకతో విలవిలా తన్నుకుంటున్నాడు ముసలి మనిషి ఒకడు ఇంతలో ఈ ఖైదీని చూసి 'ఎవడ్రా ?" అన్నాడు ఖైదీ గబుక్కున వెనకకు మరలి పరుగుతీశాడు వీళ్ళు ముగ్గురు "దొంగా—దొంగా—పట్టుకోండి" అని కేకలువేస్తూ వెంటబడ్డారు ఆ మధ్యరాత్రి చీక టిలో కేకలు మ్రోగుతున్నాయి ఊరి కుక్కలు అన్నీ ఒక్కమారే మొరగడం మొదలుపెట్టాయి

ఖైదీ అనుకోకుండానే పూరపతల పాడుబడ్డ గుడిసెలోకి దూరాడు

ఇంతలో దూరంనుండి జీపుకారు వేగంగా వచ్చేస్తూవుంది తరుముకొస్తున్న వ్యక్తులు ఆగి పోయారు కారు వచ్చేసింది కారు బ్రేకుల మోతతో ఆగిపోయింది పోలీసులు బిలబిలా దిగారు

ఈ ముగ్గురు తరుముకొన్నవారిలో ఒకడు "ఒక దొంగ పరుగెత్తి పోతున్నాడండి మా ఇంటి ప్రక్కనే ఒక ముసలివాణ్ణి చంపేసి పారిపోతున్నా డండి"

ఇన్స్పెక్టరు దగ్గరిగా వచ్చి— ఖైదీలాగా ఉన్నాడా ?"

"అవునండి చేతికి బేడీలు కూడా ఉన్నాయి"

"అయితే కారు ఎక్కండి దొంగలు పారి పోయి వచ్చారు జైల్లోనుండి అందులోవాడై ఉంటాడు ఇటువైపేగా వెళ్లింది ఇక్కడ చుట్టుప్రక్కల దొరికిపోతాడు" అన్నాడు ఇన్స్పె క్టరు కారు మళ్లీ బయలుదేరింది

ఖైదీ జాగ్రత్తగా గుడిసె నుండి బయటపడి మరోదిక్కుగా పరుగుతీశాడు ఊర్లోవాళ్ళంతా లేచి లేచి 'ఏమిటీ గొడవా' అంటూ వచ్చేస్తున్నారు

ఎటువైపో తెలియకుండా పారిపోతున్నాడు ఖైదీ శరీరం పూర్తిగా అలసి, నరాలు కదలనన్నా లోపలి భయం ఈ మనుష్యులనుండి తప్పించు కోవాలనే కోరిక, అతన్ని పరుగుతీయిస్తున్నాయి

త్రోవలో ఆఖరికి పాతబడి శిథిలమైన మసీదు దగ్గరికి చేరుకున్నాడు మనుష్య సంచారం అసలు లేదు మసీదుప్రక్కనుండి గబగబా వెళ్ళిపో తున్నాడు చేతికి ఉన్న గొలుసుల చప్పుడు — అతని కాళ్ల సవ్వడి, నోరు ఆపలేని శ్వాస ఎగబోత ఆ నిశ్శబ్దాన్ని లేపుతున్నాయి

కుక్క 'కయ్యో' మంటు గోల చేసింది

"ఎవరు ఆ పరుగెత్తుతున్నది ?" అని కేక

(41-వ పేజీ చూడండి)

విరబడింది మసీదు గోడలమధ్య నుండి.

ఖైదీ ఎటు పోలుపోక నిలబడిపోయాడు. పిడు టల మరీ జోరుగా కారుతున్నాయి భయం, అలసట ముందడుగు వేయనీయలేదు కుక్క దగ్గరిగా వచ్చి మొరుగుతూ అతన్ని నీళ్లు కార్పిస్తూ ఉంది

మసీదులో నుండి ఒక పొడుగాటి వ్యక్తి పెను భూతంలా బయటికి వచ్చాడు "ఏయ్! మోతి, ఇక్కడ్రా!" అని కుక్కను పిలిచాడు అది కుయా, కుయా మంటూ కాళ్ల దగ్గరికి తోకాడిస్తూ వచ్చింది

ఆ మనిషి ఖైదీని చూశాడు దగ్గరగా పోయాడు ఖైదీ దూరంగా జరుగుతున్నాడు భయంతో

"భయపడొద్దు నేనేం అనను ఇలా దగ్గరికి రా! చీకటిలో నుండి వెలుగులా బయల్పడు తుం మాటలు ఖైదీని అనుకోకుండానే అతని దగ్గరిక నడిపించాయి అతను అగ్గిపుల్ల గీసి ఆ వెలుగులో ఆ ఖైదీని చూశాడు ఖైదీ ఆ మనిషిని, గుర్రుమంటున్న కుక్కను చూశాడు

ఖైదీ డస్సిపోయి వణుకుతున్న శరీరంతో బక్కపలుచగా ఉన్నాడు గడ్డం పెరిగిఉంది కండ్లు లోతుగా పాలిపోయి ఉన్నాయి చారల నిక్కరు—శర్టుతో చెతికి ఉన్న బేడీలు, గొలుసులు ఇవ్వన్ని చూశాడు మనిషి

పెద్ద గడ్డం మోకాళ్ల వరకు మాసి వ్రేలాడు తున్న లాల్చి పెద్దపెద్ద గళ్లలుంగి పెద్ద పెద్ద కండ్లు మోటుగా, మురికిగా ఉన్న వ్యక్తిని చూసుకున్నాడు ఖైదీ ప్రక్కనే బక్కగా, పొడుగుగా సాగి డొక్కలు ఎండిన కుక్క తోక ఆడిస్తూవుంది

"ఎవరు నువ్వు? పారిపోతున్న ఖైదీవా?"

"అవును!"

"మహా గొప్ప పిరికిపని చేశావు! పేరేమిటి?"

"సత్యం!"

"అలా అయితే భయపడకుండా రా నాతో! ఈ మసీదులో నీలాంటి వాళ్లకి చోటుంది!" అంటూ దారితీశాడు ఆ గడ్డంమనిషి సత్యం అతని వెనకాలే వెళ్లాడు

మసీదులోపల పెద్ద లోగిలి విశాలమైన స్థలం గడ్డం మనిషి కూర్చున్నాడు అతన్ని కూర్చోమన్నాడు

"ఎవరు నీవు? నీ పేరేమిటి?" కూర్చుంటూ అడిగాడు సత్యం

"ఒక మనిషినే! నా పేరు కావాలంటే ఏం చెప్పాలి ఫకీరు అంటారు అంతా!" అని మెల్లిగా హేళనతోనిండిన కంఠంతో జవాబిచ్చాడు

కొన్ని నిమిషాలపాటు నిశ్శబ్దం కుక్క మెల్లిగా వచ్చి ఫకీరు ప్రక్క డొక్కలు చాచుకొని పడు కుంది అతనూ నడుం వాల్చాడు

సత్యం భయంగా — "ఏమయ్యా! నా ఈ బేడీలు విరగ్గొడుతావా" అని అడిగాడు

"ఎందుకు? నీ బేడీలు విరగ్గొట్టి ఈ ప్రపంచ మనే మహా పెద్ద జైల్లోకి పంపమంటావా నిన్ను వద్దు ఏమిటన్నావ్ — నీ పేరు? సత్యం కదూ!

నిరాశ్రయులు

(21-వ పేజీ తరువాయి)

ఆ సత్యం అపని నావల్లకాదు అలానే పడుకో! అది సరేగాని—సెంట్రలు జైలునుండేనా రావడం? ఏమి నేరం చేశావు? ఎలా జైలుకి వెళ్లావు" అని అడగడం మొదలుపెట్టాడు ఫకీరు

ఒక పెద్ద నిట్టూర్పు విడిచి సత్యం అలానే రాళ్లపై మేనువాల్చాడు — "ఏం చెప్పమంటావు! చేశాను నేరం మహా ఘోరం అనుకోకుండానే చేశాను ఒకరిని బ్రతికించుకోవాలని — బాగా బ్రతకాలని, పరిస్థితులకు బానిసగా మారిపోయి చేశాను " ఆగిపోయాడు సత్యం చెప్తతూ

"అది సరేగాని జైలునుండి ఎట్లా తప్పించు

టీచర్ - ఒరేయ్ గోపీ!

గోపీ - యస్సార్

టీచర్ - రవి అనగా ఎవ్రరా?

గోపి - సూర్యుడు సార్.

టీచర్ - ఆయన పనేమిట్రా? రెండు వాక్యాల్లో చెప్పు చూద్దాం.

గోపి - వేసవికాలంలో ప్రజలకు ఉమ్మరం గల్గించడం ఒకటి వారి పడకలు వీధుల్లో పడేసి వారి చేతులకు విసనకఱ్ఱలందీయడం రెండు

ఈ జవాబుకు క్లాసుతో పాటు ఉపాధ్యాయుడు కూడ కడుపుబ్బ నవ్వారు

పీరంరెడ్డి పుట్టారెడ్డి (గుంతకల్లు)

కొని రాగలిగావు? అది చెప్పు ముందు" అని అడిగాడు మధ్యలో ఫకీరు

"ఖైదీలమంతా కొన్ని నెలలనుండి వేసుకొన్న ప్లాను ఇదంతా అందులో ముఖ్యంగా యావజ్జీవ కారాగారశిక్షను పొందుతున్నవారి దీ ఆలోచన వారు మిగతా ఖైదీలను పురిగొల్పి ఒకదినం భోజనాలవేళ దొమ్మీజరిపి తప్పించుకొందామని నిర్ణయించుకొని కావలసినవన్ని ఆలోచించి సిద్ధమయ్యారు ఆఖరికి ఈనాడు మేమంతా దొమ్మీ జరిపాము చాలామంది తప్పించుకొని పరిగెత్తారు కాని ఎంతోమంది తుపాకి కాల్పులకి గురి అయ్యారు నేనుమాత్రం మరికొందరితో సహా తప్పించుకోగలిగాను మేమంతా చెల్లాచెదు రుగా పారిపోయాము ......" సత్యం చెప్తుతూ ఆయాసంతో ఆగిపోయాడు

ఇంతలో రాత్రి రెండుగంటలు 'టంగు టంగు' మని దూరంనుండి జైలు గంటలు వినబడ్డాయి

"పి ఖైదీల దొమ్మీ అదుపులోకి వచ్చినట్టు ఉంది అందుకే మరి గంటలు మ్రోగుతున్నాయి యథాలాపంగా" చిన్నగా ఫకీరు నవ్వుతూ మత్తుగా అన్నాడు — "అయితే ఏమిటన్నావ్ ఎందుకు వెళ్లావు జైలుకి?"

నీరసంగా సత్యం ప్రారంభించాడు—"సంవత్సరం పిల్లవాణ్ణప్పుడే మా నాన్నగారు పోయారు ఉన్న కాస్త రెండెకరాల భూమిని మా మామ అన్యాయం చేసి భుక్తం చేసుకున్నాడు ఏ దిక్కు దివాణం లేకపోయేసరికి మా అమ్మ నన్ను తీసుకొని హైదరాబాద్‌నగరం చేరుకుంది అక్కడా — ఇక్కడా పనిమనిషిగా చేరి నన్ను సాకుతూ వచ్చింది. ఆతర్వాత ఒక ఫ్యాక్టరీలో ఉద్యోగం దొరికింది. ఆమె నన్ను తన యాభైరూపాయల సంపాదనతో గారాబంగా పెంచింది నేను ఏవిధంగానో కష్టపడి స్కూలుఫైనలు ప్యాసయ్యాను మా అమ్మ కడుపులో నొప్పితో బాధపడుతూఉండేది. మొదట ఆసుపత్రిలో ఆపరేషన్ చేస్తానన్నారు. కాని ఒప్పుకోలేదు మా అమ్మ అలాగే కాలం గడుస్తూవచ్చింది నేను అంతలోగా టైపు పరీక్ష ప్యాసయ్యాను నాకు టైపిస్టు ఉద్యోగం ఎంతో ప్రయత్నించిన తర్వాత కుదిరింది"

ఫకీరు ఒక్క పెట్టున ఖణేలుమని దగ్గాడు. కుక్క చలికి 'కుయ్యి' మంటూ సణిగింది

"నేను వద్దన్నా బలవంతంగా మా అమ్మ పెండ్లిచేసేసింది అప్పటికి నాకు ఇరవైమూడు ఏండ్లు మా అమ్మకు కడుపునొప్పి ముదిరింది ఆసుపత్రికి పోవాలసి వచ్చింది డాక్టర్లు ఆపరేషన్ చేయంది లాభంలేదన్నారు అమ్మ చివరికి 'సరే' నంది ఆపరేషన్ మహా కష్టంపై జరిగింది కడుపులో గడ్డ తీసేశారు డాక్టర్లు హడావిడిగా పరుగెత్తారు కాని చివరకు రక్తం తగ్గిపోవడం వల్ల నన్ను విడిచి అమ్మ వెళ్లిపోయింది ఆనాడు నాకు కన్నీరు కంటే ఇంకే ఆప్తబంధువు లభించ లేదు"

"రెండు సంవత్సరాల తర్వాత నా భార్య ప్రసవించే రోజులు వచ్చాయి ఆమె బలహీనంగా ఉండేది ఆసుపత్రికి పంపించేముందే నాహృదయం కంపించిపోయింది టైపిస్టు ఉద్యోగంవల్ల వచ్చే జీతం నెల తిరగకముందే నీళ్లలా ఇనికిపోయేది. పట్టణంలో బ్రతుకు డబ్బులేంది కుక్క కంటే అన్యాయం భార్య సుఖంగా ఇంటికి తిరిగి రావా లనుకుంటే మందులకి డబ్బు కావాలి నాచేతిలో చిల్లిగవ్వకూడా లేదు ఆమెను ఆసుపత్రిలో చేర్పించానేగాని నా ప్రాణంలోని ప్రాణం ఆమెను రక్షించుకోవాలని ప్రయత్నించింది డాక్టర్లు చెప్పారు — 'చాలా బలహీనంగా వుంది ఆమెకు తగిన మందులు లేంది లాభంలే'దన్నారు అందువల్ల కనీసం నాకు ఉన్న భార్యప్రాణం అయినా దక్కించు

కోవాలని శతవిధాల ప్రయత్నం చేశాను అప్పు కొరకు తిరిగాను ఎవ్వరూ ఇవ్వలేదు ''

''ఆ రాత్రి నా భార్య మహా ఘోరంగా నొప్పులు పడుతూవుంది ఇంకేం ఒక నిశ్చయానికి వచ్చే శాను ''

''ఆనాడు ఈనాటిలాంటి రాత్రే రాత్రి పన్నెండు దాటిన తరువాత బయలుదేరాను వడ్డీ వ్యాపారి సేఠ్ జగన్నాథ్ దాస్ బంగళా చేరు కున్నాను మెల్లిగా ప్రక్కనే ఉన్న చెట్టు ఎక్కి బంగళాపై అంతస్తుపైకి దిగాను ఒక గదిలో ప్రవేశించాను అక్కడే ఇనప్పెట్టె ఉంది నా కీ గది బాగా తెలును మా అమ్మ ముందు ఎప్పుడైనా వస్తువులు తాకట్టు పెట్టడానికి ఇక్క డికి వచ్చేది ఆ గదిలోనే పడుకున్నాడు జగన్నాథ్ దాస్ కొడుకు తాళంచెవులు తలగడక్రింది నుంచి లాగాను సేఠ్ కొడుకు మేలుకున్నాడు నేను భయంతో బిర్రబిగిసిపోయాను బలం కూడగట్టుకొని వాడు ''చోర్ — చోర్'' అని కేకలువేస్తున్నా లెక్కచేయకుండా ఒక్కతాపు తన్నాను క్రిందినుండి కుక్క మొరిగింది వాచ్ మాన్, సేఠ్ పరుగెత్తుకొస్తున్నారు తప్పించుకో డానికి వీలు లేకపోయింది పట్టుబడ్డాను సేఠ్ కొడుకు రక్తంకక్కి క్రింద పడివున్నాడు పోలీసులు వచ్చి పట్టుకెళ్ళారు మరుసటిరోజు కోర్టులో హాజరుపర్చారు అక్కడే అనుకుంటాను తెలిసింది నా భార్య ప్రసవించలేక ప్రాణాలు విడిచిందని నాకున్న ప్రపంచం మునిగిపోయింది

''కోర్టులో హత్యాభియోగంపై నాకు యావ జ్జీవ కారాగారశిక్ష విధించారు పదిహేను సంవత్స రాలు జైల్లో గడపమని న్యాయమూర్తులు నన్ను ఈ జైల్లోకి పంపించారు పాతిక సంవత్సరాలు దాటుతున్న నాటి నా యువజీవితం ముప్ఫై సంవత్సరాలు పడుతున్న ఈ కాలంవరకు ఈ జైల్లో గడిపాను ''

ఫకీరు లేచి కూర్చున్నాడు తనచుట్ట వెలి గించాడు ఖాండ్రించి ఉమ్మివేశాడు

''జైలుజీవితం నరకయాతనగా ఉండేది దిన మంతా కాళ్ళు చేతులు పూడిపోయేలా కాయ కష్టం — చాలీచాలని తిండి నన్ను ఆ జీవితం అన హ్యుణ్ణి చేసింది ఎలాగో అయిదు సంవత్సరాలు గడిచిపోయాయి నాలాగే జైలు జీవితం గడుపు తున్న ఇతర ఖైదీలు ఆ జీవితంతో విసిగిపోయారు ప్రపంచంపై కసితీర్చుకోవాలని మా ప్రయత్నం ఒక నిశ్చయానికి వచ్చి ఈ దొమ్మికి ఈరోజు ఇలా తలపడ్డాము జైల్లోనుండి తప్పించుకొని పారిపోతూ ఇక్కడే దగ్గర్లో ఉన్న బస్తీలో అడుగుపెట్టాను అక్కడ అర్ధరాత్రి ముగ్గురు గ్రొరెతోళ్ళు కప్పుకొన్న తోడేళ్లలాంటి మను ష్యులు తోడిమానవుణ్ణి నిలువునా గొంతు కోస్తు న్నంటే రక్షించాలని ముందుకురికాను కాని రాక్షసులు నన్ను చూసి నాపై ఆ హత్య మోపుదా మని 'దొంగ' అని తరిమారు అక్కడినుండి తప్పించుకొని ఇలా వచ్చాను ఆ హత్య చూసి మనస్సులోని కొస్త ఆశ అడుగంటిపోయింది అమాయకులైన మనుష్యులనే బ్రతుకనీయక పోతే — దొంగ హంతకుడనే ముద్రపడిన నన్ను ఈ మనుష్యులు తమ మధ్య బ్రతుకనిస్తారా ?'' సత్యం వణుకుతున్న కంఠంతో మాట్లాడ్డం మానుకున్నాడు

''బాగుంది! ఎందుకు బ్రతుకనిస్తారు ? ఏం లాభం నీవు దొమ్మిచేసి పరుగెత్తిరావడం ఎక్కడికి పోతా విప్పుడు ? ఎక్కడికి వెళ్లినా పోలీసులు మళ్లీ పట్టుకుపోతారు నీవు చేసిన తప్పు గ్రహించ లేదు ఆవేశంలో జైలు ఒక చిన్న నరకకూపం మరి అన్నిరోజులు ప్రత్యక్ష నరకాన్ని ఈ ప్రపం చంలో అనుభవించి మళ్లీ ఎందుకొచ్చావు ఇందు లోకే ? టైపిస్టు ఉద్యోగం నీలో ప్రాణం ఉండేలా చేసింది దానితోపాటు నీ కోరికలను ఆశయాలను మూలమట్టం చేసివేసింది నీకు తెలును ఆ ఉద్యోగంవల్ల నీ జీవితం అలానే గడిచి పోయేదని పరిస్థితులకి ఎదురుతిరిగి నిన్ను మరో విధంగా పైకి లేపుకుందామని ప్రయత్నించావు నీకు తెలును ఈ ప్రపంచంలో ప్రతివాడు ఏదో విధంగా చాటు మాటుగా ఒకవిధంగా దొంగతనం గానే బ్రతుకు వెళ్ళబుచ్చుతున్నాడు నీవుమాత్రం సఫలీకృతుడవు కాలేదు అయినా సత్యం ! ఏముంది జీవితంలో మనలాంటివాళ్ళకి నా విషయమే చూడు ఒకప్పుడు మహా ధనవంతుణ్ణి సారా వ్యాపారం చేసేవాణ్ని భార్యా — బంధువులు మహా సజావుగా ఉండేది జీవితం ప్రతివాడు సారాబట్టీ పెట్టేసరికి ప్రభుత్వం అరెస్టు చేయడం మొదలుపెట్టింది నా వ్యాపారం దెబ్బ తిని మా కుటుంబాన్ని చీల్చివేసింది ఆ కథంతా ఎందుకు చెప్పమంటావు నేను మాత్రం ప్రస్తుత పరిస్థితుల్లోకి వచ్చేసాను ప్రొద్దున, సాయంత్రం ఫకీరులా బిచ్చమెత్తుకోడం డబ్బులు కూడబెట్టి నల్లమందు కొనుక్కోడం ఈ కుక్క ఎక్కడి నుండో దారితప్పి వచ్చి నాతోనే ఉండిపోయింది. కుక్క—నేను బ్రతుకు లాక్కొస్తున్నాము ఇంకేం ఉందని ? ఏనాడో చచ్చిపోతాను, ఈ దగ్గు — గుండెనొప్పితో బ్రతుకు అనవసరం దానికో అర్థంలేదు ఈ సంసారం, ఈ సంఘం, చదువులు మర్యాదలు అన్నీ చివరికి శ్మశానానికి దారితీస్తాయి ''

''నేను బ్రతికాను పెద్దఎత్తుననే నీవు బ్రతికావు టైపిస్టుగా జీవితం ఒకవిధంగా యాంత్రికంగా సాగిపోయింది నీకు ఎదురుగా ఉన్న పరిస్థితులలో పడి కిమ్మనకుండా కొంతకాలం కొట్టుకపోయావ్ నేను అంతే ఈ మనుష్యులు అంతే అంతకంటె పెద్ద విశేషమేమీ లేదు'' అంటూ శ్వాసపీల్చి పెద్దగా దగ్గాడు ఫకీరు

సత్యం దూరంనుండి మాటాడినట్టు మెల్లిగా అన్నాడు — ''అయితే ఏంచేద్దాం ? మనకి దారి ఏది ? అదృష్టం చెప్పుచేతల్లో కీలుబొమ్మలా బ్రతికేకంటే చేసేదేముంది ఈ లోకంలో నాకు తెలును నేను మళ్లీ పట్టుబడొచ్చు ఈసారి మరణశిక్ష విధిస్తారు అంతకంటె ఏముంది ఇక్కడ త్రిశంకుస్వర్గంలాంటి భూమి అక్కడ కొనవూపిరితో ప్రాణం పీల్చుకొనే జైలు నేను చచ్చినా — నీవు చచ్చినా సానుభూతి చూపేవాడు ఎవ్వడూ ఉండడు పైగా పనికిరానివారు చచ్చారులే అని ఈసడించుకుంటుంది లోకం అందుకే నీకేమి దారితోస్తుందో చెప్పు ?''

అప్పుడే మూడు గంటలు వినబడ్డాయి.

ఏదో దీర్ఘ ఆలోచననుండి తేరుకుని ఫకీరు అన్నాడు — ''అవును సత్యం ! జీవితం నిరర్థకం ఇక్కడ ఏ అభివృద్ధి పథకాలైనా బ్రతకనేర్చినవాడి కొరకే ఉపయోగపడతాయి కాని నాకు — నీకూ కాదు బ్రతుకుచేతుల్లో ఓడిపోయాం అందుకే ఈ సంఘం మనకి ఆశ్రయం ఇవ్వదు నా కో ఆలోచన తట్టింది ఇన్నిరోజులనుండి అనుకున్నటు వంటిది ఈనాడు నాకు నీవు జతగా దొరికావు ''

''ఏమిటది తొందరగా చెప్పు !'' అని ఆశ —ఆతృతతో అడిగాడు సత్యం

''ఏమిలేదు నాదగ్గర నల్లమందు ఉంది మోతాదు మించి వేసుకుందాం మత్తుగా రాళ్ళ వలె పడిపోయి ప్రాణాలు వదలివేయొచ్చు నీక్కి తెలును—నాకు తెలును మనకి ఆశ ఏ కోశానా లేదని మరి ఇంకెందుకు బ్రతికి ఏమంటావు ?''

సత్యం మూలిగాడు ఫకీరు నల్లమందు తయారుచేస్తున్నాడు దూరంనుండి ఎక్కడో కోడి కూసింది ★

భార్య -''ఏమండీ! అమ్మాయి నలా ఎన్నిరోజులు ఇంట్లో ఉంచుకుందామంటారు''

భర్త-''ఆగవే! మంచి సంబంధం రానీ''

భార్య -''మీచాదస్తంగానీ, ఏదోవచ్చిన సంబంధంతో బంధం వేయక ఏమిటండీ 'ఆగవే' అంటారు. అమ్మాయి వయస్సు కన్నాముందే 'మంచి సంబంధం కాకున్నా' మావాళ్ళు నాపెళ్లి చేయలేదూ!''

యస్ నారాయణరావు,
(హైదరాబాద్)